పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండాలి

◆నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రానికి సమీపంలో గల సింగారం సర్కిల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జిల్లాలోని పంచాయతీ సెక్రెటరీలకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్‌లో ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన సెక్రెటరీలకు గ్రామాలలో చేపట్టాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో మురుగు కాల్వల్లో నిల్వ ఉన్న చెత్తను మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా క్లీన్ చేయించాలన్నారు. గ్రామాలలో మురుగు కాల్వల్లో నిల్వ ఉన్న చెత్తను మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా క్లీన్ చేయించాలన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్‌ల నిరోధానికి కృషి చేయాలన్నారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల ద్వారా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయించాలన్నారు.పని చేయని వర్కర్లను తొలగించే అధికారం పంచాయతీ సెక్రెటరీలను ఉందన్నారు. అలాగే గ్రామాలలో మల్టీ లేయర్ మొక్కలను నాటాలన్నారు. గ్రామ పంచాయతీలలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామపంచాయతీలల ఇంటి పన్ను క్రమం తప్పకుండా వసూలు చేయాలన్నారు. గృహాల ఉండి పొడి, తడిచెత్త సేకరణ చేసి వర్మీకంపోస్టు తయారు చేయాలన్నారు.గ్రామంలో వారానికోసారి పారిశుద్ధ్య కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. ఇంటింటి చెత్త సేకరణ నిర్వహించాలని, డంపింగ్ యార్డుకు తరలించి ఎరువు తయారు చేయాలని అన్నారు. హరితహారం క్రింద నాటిన మొక్కల సంరక్షణకు నీటిని పోయించాలని, గ్రామాలలోని రోడ్లపై చెత్త లేకుండా నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హత గల ప్రతి ఒక్కరికి, గ్రామాలలోని కూలీలకు జాబ్ కార్డులు అందించాలని, ప్రత కూలీకి పనులు కల్పించాలని, మస్టర్‌ల ఆధారంగా కూలీలు చేసిన పనులకు డబ్బులు చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ కూలీ పనులకు కూలీలను పెంచి వారికి వేతనాలు అందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, సీఈఓ జ్యోతి, డిపిఓ మురళి, ఎల్‌డిఎం విజయ్‌కుమార్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పాల్గొన్న అధికారులు

జిల్లా ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించాలి : కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలకై వచ్చిన రోగులకు ఇబ్బందులు కలగకుండా షెడ్ల నిర్మాణ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. షెడ్‌లో విశ్రాంతి తీసుకునేటట్లు కుర్చీలు, ఫ్యాన్‌లను ఏర్పాటు చేయాలన్నారు అలగే జిల్లా ఆసుపత్రికి కొత్తగా 14 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్‌లను నియమింపబడ్డారన్నారు. ప్రస్తుతం ఉన్న డాక్టర్‌లతో పాటు జనరల్ సర్జన్‌లు, అనిస్థిషియా, ఆర్థోపెడిక్, రేడియోలజీ,ఇఎన్‌టి, పాథలోజి, పిడియాట్రిక్స్, స్కిన్ స్పెషలిస్టు, పల్మరి మెడిసిన్ పోస్ట్, గ్రాడ్యుయేట్ డాక్టర్‌లు, జిల్లా కేంద్రంలో సేవలందించడానికి సిద్ధంగాఉన్నార న్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవ లందించాలని డాక్టర్‌లకు సూచించారు. తనిఖీ సందర్భంగా డీఈ విజయ్‌భాస్కర్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రంజిత్, ఏఈ మహేష్ తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

◆నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా అర్బన్ క్రింద మంజూరైన అన్ని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ మనుచౌదరితో కలిసి అర్బన్‌కు సంబంధించి మౌళిక సదుపాయాలు కల్పించేందుకు గుర్తించిన శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అర్బన్ పథకం క్రింద పెద్దకొత్తపల్లి మండలాన్ని ఎంపిక చేసి మండలంలో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేసుకోలేదన్నారు. పంచాయతీ రాజ్ శాఖ, టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ, మిషన్ భగీరథ, అటవీశాఖ, పర్యాటక శాఖల ద్వారా మండలంలో చేపట్టాల్సిన మౌళిక సదుపాయాలపై సమీక్షించారు. పనులను త్వరగా యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని, లేని పక్షంలో నిధులు వృథా అయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల త్వరగా పనులు పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లైబ్రరిల ఏర్పాటు, మినీ స్టేడియం, పాఠశాలల్లో పూర్తి సౌకర్యాలతో మరుగుదొడ్లు, శీతల గిడ ంగుల ఏర్పాటు, మార్కెటింగ్ తదితర పనులను త్వరగ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితులోను నిధులు వృధా కాకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

విద్యార్థులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

◆గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

వేసవి శిక్షణ శిబిరం పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: విద్యార్థులు వేసవిలో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ, ఏకలవ్య మోడల్ గురుకులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వేసవి శిబిరం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 22 నుండి మే 6 వరకు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల, గట్టులో బాలికలకు ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఏకలవ్య మోడల్ గురుకులాల నుండి 2000 మంది బాలికలు ఈశిబిరంలో పాల్గొననున్నారని, ఉదయం 8నుండి సాయంత్రం 6 గం.ల వరకు సైన్స్,చిత్రలేఖనం,నాట్యం, సంగీతం వంటి వివిధఅంశాలలో విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్యాలను ఈశిబిరం ద్వారా అందజేయనున్నారన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగాపోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లోరెన్స్ రాణి, జిల్లాసమన్వయ అధికారి రఘు, ప్రిన్సిపల్ సిహెచ్ వాణి పాల్గొన్నారు.

ప్రమాదఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

భద్రత చెక్కును అందజేస్తున్న ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటనా స్థలాన్ని ఎస్పీ నరసింహ బుధవారం పరిశీలించారు. మంగళవారం సాయంత్రం మహబూబ్‌నగర్ రూరల్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడేరు వద్ద బస్సు,ఆటో ఆక్సిడెంట్, పాలకొండ వద్ద మహిళ ఆక్సిడెంట్ జరిగిన రోడ్డు ప్రమాదాల సంఘటన స్థలాలను ఎస్పి సందర్శించారు. ప్రమాదం జరగడానికిగల కారణాలు ఆరా తీశారు. మరోసారి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఎస్పీ వెంట డీఎస్పీ మహేశ్,రూరల్ సీఐ రాజేశ్వర్‌గౌడ్, ట్రాఫిక్ సీఐ అశోక్,ఎంవీఐ నరేష్ ఉన్నారు.

మిడ్జిల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ మరణించిన విజయ్‌కుమార్ పీసీ1497 సతీమణికి రూ.8లక్షల చెక్కునుఎస్పీ నరసింహ అందజేశారు.బుధవారం ఎస్పీ కార్యాలయంలో కృష్ణవేణికి భద్రతా చెక్కును ఎస్పీ అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీ..

పట్టణానికి చెందిన ప్రేమ్‌కుమార్ రూ.45000 వన్ ప్లస్ మొబైల్ పోగొట్టుకున్నాడు. ఇటీవల పత్రికల్లో సీఈఐఆర్ పోర్టల్ గురించి న్యూస్ చూసి టూ టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఐటీ సెల్ ఇన్‌చార్జి ఎస్సై రాఘవేందర్‌ను కలిశారు. ఈ మేరకు పోర్టల్‌లో లొకేషన్ గుర్తించి సెల్‌ఫోన్ పట్టుకొని బుధవారం ఫిర్యాదుదారుడికి అందజేశారు. ఈ మేరకు ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే పోర్టల్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు.

పెద్దకాల్వను పరిశీలించిన అధికారులు

దేవరకద్ర,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి పెద్ద కాలువను బుధవారం సాయంత్రం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యుగంధర్‌రెడ్డి కాల్వకు సంబంధించిన పూర్తి వివరాలను వారు వివరించారు. కార్యక్రమంలో సంబంధిత ఈఈ, కాల్వ పనులు చేపట్టే కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌ను పర్యాటకంగా అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం!

● మహబూబ్‌నగర్‌లో రానున్న మూడేళ్లలో 30వేల ఉద్యోగాలు కల్పిస్తాం : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: పర్యాటక పరంగా మహబూబ్‌నగర్ జిల్లాను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని, రానున్న మూడు, నాలుగేళ్లలో పెద్ద పెద్ద పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో 30 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ స్థానంలో, బస్టాండ్ ఎదురుగా 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న టూరిజం బడ్జెట్ హోటల్, వ్యాపార సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో మహబూబ్‌నగర్ అంటేనే చిన్నచూపు ఉండేదని, అలాంటిది ఇప్పుడు ఎంతో అభివృద్ధి చేశామని, భవిష్యత్తులో ఇంకా అందరూ ఆశ్చర్యపడే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆశీస్సుల మేరకు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని అన్నారు.మే 6న రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కె.తారకరామారావు దివిటిపల్లి వద్ద ఐటి టవర్‌ను ప్రారంభించనున్నారని, దీని ద్వారా రానున్న మూడు, నాలుగేళ్లలో వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని, బతుకుదెరువు ఏర్పడుతుందని, వ్యాపార అభివృద్ధి అవుతుందని తెలిపారు. పాత కలెక్టరేట్ ఆవరణలో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో టూరిజం ఇంటర్నేషనల్ స్థాయిలో తీర్చిదిద్దుతామని, పాత కలెక్టరేట్‌లో ఆవరణలో 50 కోట్లరూపాయలతో బడ్జెట్ హోటళ్లతో పాటు, మంచి మంచి బ్రాండెడ్ షాపులు, ఐమాక్స్ థియేటర్ వంటివి నిర్మిస్తామని, రానున్న సంవత్సరంలోపే వీటిని పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా వచ్చే 15 నెలల్లో బస్టాండ్ నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు.నెక్లెస్ రోడ్డు వద్ద అదనంగా 50 కోట్ల రూపాయలతో ఈ నెలలోనే శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. మన్యంకొండలో 15 కోట్ల రూపాయలతో బడ్జెట్ హోటల్, 50 కోట్ల రూపాయలతో రోప్ వేను ఈనెలలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను మన్యంకొండ పనులకు టెండర్లు ఈ వారంలోనే ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. బడ్జెట్ హోటల్ పనులను త్వరగా మొదలుపెట్టి వేగవంతం చేయాలని, అదేవిధంగా ఐటి టవర్ నుండి మహబూబ్‌నగర్ వరకు మరో కొత్త రహదారి, మరో 100 ఫీట్ల రహదారి నిర్మించనున్నట్లు మంత్రివెల్లడించారు. భవిష్యత్తులో జడ్చర్ల, భూత్పూర్, మహబూబ్‌నగర్ అన్ని కలిసిపోతాయని, ఐటి టవర్‌లో పెద్ద పెద్ద పరిశ్రమల వల్ల రానున్న మూడేళ్లలో 30 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి వెల్లడించారు. దీని తర్వాత భూత్పూర్ పరిసర ప్రాంతాలలో సైతం మరో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలను నెలకొల్పనున్నట్లు తెలిపారు. గతంలో జిల్లా నుండి వలస వెళ్లినవారు ఇప్పుడు తిరిగి వస్తున్నారని, జిల్లాలో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలతోపాటు,మైనార్టీ కళాశాలలు, రెసిడెన్షియల్ కళాశాలలు వచ్చాయని, విద్య, వైద్యం వ్యాపార రంగాలకు జిల్లాలో ఢోకా లేదని, అభివృద్ధి విషయంలో అందరు ఆశ్చర్యపోయే విధంగా మహబూబ్‌నగర్‌ను ఇంకా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తాను పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రామప్పకు ప్రపంచ వారసత్వం గుర్తింపు వచ్చిందని, పోచంపల్లి ప్రపంచ స్థాయిలో రూరల్ టూరిజం విలేజ్‌గా ఎంపికైందని, కామన్వెల్త్ క్రీడలలో బంగారు పతకంతో పాటు, యువజన సర్వీసుల శాఖ ద్వారా 30 వేల మంది ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. రాష్ట్ర పర్యాటకశాఖ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్,రాష్ట్ర పర్యాటకశాఖ ఎండిమనోహర్, గిరిజనకార్పోరేషన్ ఛైర్మన్ వాల్యా నాయక్, స్థానికసంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, పర్యాటక శాఖ సీఈ వెంకటరమణ, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహా లు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటి ఛైర్మన్ అబ్దుల్ రహమాన్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, పర్యాటక శాఖ డిప్యూటి ఇంజనీర్ పరుషవేది, అసిస్టెంట్ ఇంజనీర్ మధు, పర్యాటకశాఖ అధికారియు. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్

విద్యారంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

● దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర ఏప్రిల్ 19 ప్రభాతవార్త: విద్యారంగానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్‌లో బుధవారం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.48.63లక్షలతో నిర్మించిన పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు.తెలంగాణలో నాణ్యమైన విధ్యను అందించాలన్న మంచి ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం నేతృత్వంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నిరుపెద,మధ్యతరగతి విధ్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విధ్యను అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు.దీనివల్ల పాఠశాలల అభివృద్ధి,విధ్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేసినట్లవుతుందన్నారు.ఈ సందర్భంగా విధ్యార్థులతో ఎమ్మెల్యే కేక్‌కటచేయించి వారికి తినిపించారు. కాసేపు వారితో గడిపారు. చిన్నారులు వేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలోసర్పంచ్,ఉపాధ్యాయులు,విధ్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

దేవరకద్రలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం: దేవరకద్రలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఆల పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో నూతన చెక్‌డ్యాంల నిర్మాణాలకు నిధులు కెటాయించడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే దేవరకద్రలో రూ.24 కోట్లతో నిర్మస్తున్న ఆర్ఓబి నిర్మాణపనులను కూడ ఎమ్మెల్యే ఆల పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్ యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,పీఎసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరుబాల్‌రాజ్,నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్,మెడికల్‌షాపు రాము,బీసు శ్రీనివాస్‌రెడ్డి,బాలస్వామి,కొండ భాస్కర్‌రెడ్డి,ఉప్పరిసత్యం,హన్మంతు,నరేశ్,కొండారెడ్డిలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ఆల

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

సమీకృత మార్కెట్ యార్డ్ త్వరలో

ప్రజలకు అందుబాటులోకి రానుంది

■ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: సమీకృత మార్కెట్ యార్డ్ త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుం దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత మార్కెట్ యార్డ్‌పై ఐడీఓసీ లో మార్కెటింగ్ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి టౌన్ కింద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వనపర్తి టౌన్ నిర్మాణ పనులకు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ అంచనా వ్యయం రూ.19.50కోట్లు మొత్తం భూమి విస్తీర్ణం 2.00ఎకరాల్లో ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు.ఇంటిగ్రేటెడ్ మార్కెటనలో భాగంగా మొత్తం కమర్షియల్ (81)షాపులు, ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో (32), ఫస్ట్ ఫ్లోర్‌లో (49) షాపులు గలవు, (120) వెజిటేబుల్ స్టాల్స్, (13)నాన్ వెజ్ స్టాల్స్ (1)కేఫెటరియాచిన్న పిల్లల ఆట స్థలం,(10) టాయెట్లు, ఏర్ వెంటిలేషన్ సిస్టం, డే లైట్(న్యామలర్ లైట్ సిస్టం), (2) ఎలక్ట్రికల్ రూమ్, తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, మార్కెట్ అధికారి డి.పద్మహర్ష, డీఎంఓ స్వరణ్ సింగ్, మున్సిపల్ కమీషనర్ విక్రంసింహా రెడ్డి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

వేసవి శిక్షణ శిబిరం పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: విద్యార్థులు వేసవి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం సాంఘిక సంక్షేబ గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ, ఏకలవ్య మోడల్ గురుకులాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వేసవి శిబిరం పోస్టర్ ను ఐడీఓసీ లోని కలెక్టర్ చాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 22నుండిమే6 వరకు సాంఘిక గురుకుల బాలికల పాఠశాల/కళాశాల గట్టు లో బాలికలకు ప్రత్యేకంగా నిర్వహించబడుతున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఏకలవ్య మోడల్ గురుకులాల నుండి బాలికలు ఈ శిబిరంలో పాల్గొననున్నారని తెలిపారు.ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సైన్స్ చిత్రలేఖనం, నాట్యం, సంగీతం, వంటి వివిధ అంశాలలో విద్యర్థులకు ప్రత్యేక నైపుణ్యాలను ఈ శిబిరం ద్వారా అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రాంతీయ సమన్వయ అధికారులు,జిల్లా సమన్వయఅధికారులు,ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి

-పార్టీలో ఎంతటి వారైనా అధిష్టాన నిర్ణయమే అంతిమం : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: నేటి యావత్ భారతదేశం మొత్తం తెలంగాణ సీఎం కేసీఆర్ వైపు చూస్తుందని, ఉద్యమ నాయకుడిగా స్వరాష్ట్రం సాధించి 14 ఏళ్లలో సుదీర్ఘ ఉద్యమం అనంతరం 60 ఏళ్లలో చేయని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమ పునాదులపై అమరుల ఆత్మ బలిదానాల సాక్షిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కల్వకుర్తి నియోజకవర్గంలో విపక్షంలో స్వపక్షంలో ఎవరెన్ని కుట్రలు చేసిన కల్వకుర్తి కోటపై మరోసారి గులాబి జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాల్సిన గురుతరమైన బాధ్యత తనపై ఉందని ఆయన తెలిపారు. కొంత మంది నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని బలి చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 100కు మెజార్టీ సీట్లు సాధించి పార్టీని అధికారంలోకి తీసుకొస్తామన్నారు. ఎవరైన పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పనిచేయాలని, పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పాల్పడితే పార్టీ రీత్య చర్యలు ఉంటాయన్నారు. కొందరు పార్టీకి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పార్టీలో అంతర్గతంగా ఎలాంటి విభేదాలు లేవని, అందరిని కలుపుకొని వెళ్లి పార్టీ అభివృద్ధి, పార్టీ పటిష్టం కోసం పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ మనోహర,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, నాయకులు విజయ్‌గౌడ్, గోవర్ధన్‌గుప్త, సీఎల్.శ్రీనివాస్‌యాదవ్, లాలయ్యగౌడ్, షహీద్, శ్రీశైలం, జమ్ముల శ్రీకాంత్, భాస్కర్‌రావు, రుక్నొద్దిన్, రాజు, బచ్చయ్య, కిశోర్, ఎల్ఎన్‌రెడ్డి, నెట్ట నారాయణ, దశరథ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రఘునందన్‌రావు చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవ

వైద్యపరంగా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే పార్టీ ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ఎమ్మెల్యే కృషితో గద్వాల ప్రాంతానికి నర్సింగ్ కళాశాల, హాస్టల్ వసతి ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థులతో పాటు 2023, 2024 మంది నూతన అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఈ ప్రాంతాన్ని వివిద పార్టీలు పరిపాలించడం జరిగింది. కానీ గద్వాలలో సరైన విద్య వ్యవస్థ లేకుండా పోయిందన్నారు. గతంలో అక్షరాస్యతలో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా పిలవడం జరిగిందన్నారు. కాని నేడు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో చిట్టచివరలో ప్రతి గ్రామంలో కూడా ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని వసతులతో ఇంగ్లీష్ బోధన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, గురుకుల పాఠశాలలు అన్ని సదుపాయాలుకల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌జంబు రామన్‌గౌడ్,ఎంపిపి ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్ నాగిండ్డి,ధరూర్, గట్టు మండలపార్టీ యూత్ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, సంతోష్, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త ; ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం భూ త్పూరు మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్స్‌లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థ నలు చేసి అనంతరం ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి పండ్లు తినిపించి ఎమ్మెల్యే దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనిసూచించారు. ఉపవాసదీక్షలు చేస్తు న్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి,ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, నాయకులు మనోమోని సత్యనారాయణ పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకున్న బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినత వర్కటం జగన్నాథ్‌రెడ్డి

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: నియోజకవర్గంలో వర్కటం జగన్నాథ్‌రెడ్డి రోజు రోజుకు తన సేవలను విస్తృత పరుస్తున్నారని సమయం సందర్భం ఎలాంటిది లేకుండా పేదవారు సాయం కోరడమే ఆలస్యం తనకు తోచిన విధంగ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవలో ఉంటున్నారు. బుధవారం మాగనూరు మండలం సంగంబండ భీమా ప్రాజెక్టు కెనాల్ నీరు అందక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం చేశారు. సంగంబండ భీమా ప్రాజెక్టు కెనాల్ క్రింద నీరందక వరి పంటలు ఎండి పోయిన మాగనూరు మండల పరిధిలోని నేరెడుగాందొడ్డి, తాళంకేరి, లింగం పల్లి గ్రామాల 15 మంది రైతులకు కలిపి ఒక లక్షరూపాయల నష్ట పరిహారం కింద ఆర్థిక సహాయం అందజేశారు.రైతులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న,ప్రతి పక్షంలో ఉన్న నాయకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని అధికారంలో లేకున్నా సేవా దృక్పదంతో ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం ప్రజా సేవలు కొనసాగిస్తున్న గొప్ప వ్యక్తి వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఖచ్చితంగా గెలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

కల్వకుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణం వడ్డెర కాలనీకి చెందిన దేరంగుల బుగ్గయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్‌లు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు రూ.10వేలు,బృంగి ఆనంద్‌కుమార్ రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, గోరటి శ్రీనివాసులు, వడ్డెర శివ, వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

కొత్తకోట,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మైనార్టీలకు పెద్దపీట వేసిందని ఎంపీపీ గుంత మౌనిక అన్నారు. బుధవారం మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో రంజాన్ తోఫాను ఆమె పంపిణీ చసి మాట్లాడుతూ మత సామరస్యాలకు ప్రతీకగా నిలిచేది రంజాన్ అని, రంజాన్ ను అందరు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్ తోఫాను అందిస్తున్నారని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి మైనార్టీ గురుకుల పాఠశాలను నెలకొల్ని విద్యలో రాణించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధం రాణి,బీఆర్ఎస్‌నాయకులు కోటేశ్వర్ రెడ్డి, కృష్ణ కుమార్, మన్యంకొండ, కరీం, మహిళలు తదితరులు పాల్గొన్నారు

మంత్రిపై ఆరోపణలు సరికావు

● అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్ కిశోర్

అలంపూర్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగ్రామం పాన్‌గల్‌లో ఉన్న భూములు 2014,2018 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నవే ఆ వ్యవసాయ క్షేత్రంలో ఉన్నది మంత్రి సతీమణి సొంతడబ్బులు, బ్యాంకు లోనుతో కట్టుకున్న ఇల్లుకనీస సమాచారం లేకుండా రఘునందన్‌రావు గుడ్డి ఆరోపణలు చేయడ అవివేకమన్నారు. దురుద్దేశ పూర్వక ఆరోపణలపై చట్ట పరంగా ముందుకెళ్తామన్నారు. మూడు ఫాంహౌజ్‌లు ఉన్నాయని ప్రచారం చేయడం అవివేకం పశువుల కొట్టాలు, కూలీల రేకుల షెడ్లు కూడా ఫాంహౌజ్‌లుగా కనిపిస్తే అది నీ అజ్ఞానానికి నిదర్శనం. ఈ మూడు వ్యవసాయ క్షేత్రాలకు రఘునందన్ రావుకు నచ్చిన వాళలతో, నచ్చిన సర్వేయర్‌ను తీసుకుని రేపే వెళ్లవచ్చని లేదా ఆయనకు ఇష్టం వచ్చినప్పుడు వెళ్లిసర్వే చేయించుకోవడానికి అంగీకరిస్తున్నాను. న్యాయంగా చట్ట ప్రకారం కొనుగోలు చేసిన దానికన్నా ఒక్క గంట ఎక్కువ ఉన్నా ఆ భూములను మా పిల్లలు వదిలేస్తారు. నేను నా పదవికి రాజీనామా చేస్తాను.లేకుంటే నువ్వు అక్కడే నా పదివికి రాజీనామా చేసిపోవాలని మంత్రి అన్నారు. 40 ఏళ్ల న్యాయవాద, రాజకీయ చరిత్రలో అక్రమాలకు, తప్పుడు చర్యలకు పాల్పడలేదని చెప్పుడు మాటలు విని మాట్లాడకుండా కళ్లతో చూసి మాట్లాడు,చండూరు ఫామ్ హౌస్ మీరు ఒకసారి వచ్చి చూడండి వచ్చిపోయే ఖర్చులు కూడా మేము భరిస్తామన్నారు. ఇలాంటి బ్లూక్ మెయిల్ రాజకీయాలకు నిరంజన్‌రెడ్డి భయపడరని లేనిది ఉన్నట్లుగా చిత్రీకరించి ప్రజల్లో అభాసుపాలు చేయాలనుకోవడం అవివేకమన్నారు. 1985 నుండే ఆదాయపు పన్ను చెల్లించిన న్యాయవాదిని నేను స్థాయిని మించి మాట్లాడేటప్పుడు రఘునందన్‌రావు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలన్నారు. నిజనిజాలు తెలుసుకోకుండా రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని చేసిన ఆరోపణలను రఘునందన్‌రావు మంత్రి నిరంజన్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు.

అందరూ సోదరభావంతో మెలగాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: హిందూ, ముస్లింలు సోదరభావంతో మెలగాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జడ్చర్లలోని చంద్రాగార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి పండ్లు తినిపించి ఎమ్మెల్యే దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరంజాన్‌పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. వేలా దిగా ఇఫ్తార్ విందుకు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో రంజాన్ పండుగ సందర్భంగా సందర్భంగా పేద ముస్లింలకు సర్కార్ కానుకలు అందజేస్తున్నదన్నారు.

కల్యాణలక్ష్మితో ఆడబిడ్డల తల్లిదండ్రుల్లో పెరిగిన ధీమా..

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరంలా మారిందన్నారు. గతంలో ఆడిబిడ్డ పెండ్లికి వచ్చిందంటే భారంగా భావించేవారని ఇప్పుడు దర్జాగా ధీమాగా పెండ్లి నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలానికి చెందిన 350 మందికి జడ్చర్ల మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. సర్కార్ అందజేస్తున్న రూ.లక్ష సాయం పేదల్లో ఎంతో సంతోషాన్ని

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నింపుతున్నదన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సూచించారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 23వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈమేరకు ఎమ్మెల్యే బుధవారం శిబిరాన్ని సందర్శించారు. పరీక్షలు జరిపించుకున్న వారితో మాట్లాడారు. సర్కార్ ఉచితంగా అద్దాలు కూడా అందజేస్తుందని, అవసరమైన వారికి ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా పరీక్షలు నిర్వ హించామన్నారు. ఆయా కార్యక్రమాల్లో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సంగీత నాటక అకాడ ెమీ మాజీ చైర్మన్ బాద్మిశివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్యం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు ఉమా శంకర్‌గౌడ్,కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్,రమేశ్,చైతన్య చౌహాన్, లత,రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు జంగయ్య, ముడా డైరెక్టర్లు, నాయకులు రామ్మోహన్, శ్రీకాంత్,టైగర్ నర్సింహ, జీనురాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన ప్రభుత్వ పాఠశాలల ఉచిత పాఠ్య పుస్తకాలు

-పాఠశాలల పున: ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ : డీఈఓ గోవిందరాజులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉచిత పాఠ్య పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి నుంచి వస్తున్న పాఠ్య పుస్తకాలను భద్రపరుస్తున్న తీరును ఆయన బుధవారం పరిశీలించారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 1వ తరగతి నుంచి 10వ తరగతి ఇప్పటి వరకు చుదువుతున్న వారు జిల్లాలో మొత్తం 80,172 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వారికి 6,25,100 పాఠ్య పుస్తకాలు అవసరం కాగా నేటి వరకు 1,34,420 పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, ఇంకా 4,93,680 పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ నెలఖారు వరకు పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో చేరుకుంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ విద్యా సంవత్సరం పాఠశాలలో పున: ప్రారంభం రోజునే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించాలనే ఉద్దేశ్యంతో ముందస్తుగానే జిల్లాకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు

పాఠ్య పుస్తకాలను సేకరిస్తున్న డీఈఓ గోవిందరాజులు

చేరుకున్నాయని డీఈఓ పేర్కొన్నారు.961 పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేందుకు ఈ సంవత్సరం ముందస్తుగానే ఏర్పాట్లు చేస్తున్నామని డీఈఓ గోవిందరాజులు తెలిపారు.ఆయనతో పాటు పాఠ్యపుస్తకాల పర్యవేక్షణాధికారి పర్యవేక్షకులు నాగేందర్, సిబ్బంది సునిల్, సాయి, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలు పరిచే దిశగా ప్రయత్నం చేయాలి

● దేశ సంపద కొందరి చేతుల్లో కేంద్రీకృతం కాకుండా సామాన్యునికి అందాలి: మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి టౌన్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరిచే దిశగా ప్రయత్నం చేయాలని మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది ఎన్నికల సంవత్సరం అని ఎప్పటికైనా ఇచ్చిన వాగ్దానాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఇచ్చిన వాగ్దానాలు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ట్రైబుల్ యూనివర్సిటీ మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈదేశ సంపద కొందరి చేతుల్లో కేంద్రీకృతం కాకుండా సామాన్య ప్రజలందరికి అందేవిధంగా ప్రభుత్వాల చర్యలు ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుకూలంగా రాజకీయ నిర్ణయం ఉంటుందని, 10రోజుల్లో నియెజకవర్గంలో క్రియాశీలక, నిర్మాణాత్మకంగా తెలుగుదేశం పార్టీ అడుగులు పేస్తోందని అన్నారు. సమయానుకూలంగా, వ్యూహాత్మకంగా, చురుకుగా నియోజకవర్గాంలో పర్యటి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావుల

స్తామని అన్నారు.ఈ రోజు 13మసీదుల్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామని అన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నందిమల్ల అశోక్, వెంకటయ్య యాదవ్, అచుతారామారావు, రవి, దస్తగిరి, ఫజల్, నందిమల్ల రమేష్,ఎండిగోస్,ఖాదర్,వహీద్, కొత్తగొల్ల శంకర్, అనిల్, పాల్గొన్నారు.

ఈదమ్మ జాతరను పురస్కరించుకుని రైతు సంబరాలు

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మానవపాడు మండల కేంద్రంలోని ఈదమ్మ జాతర పురస్కరించుకుని ఎద్దుల బల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌ర్సన్ సరిత తిరుపతయ్య ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కటౌచేసి బండలాగుడు పోటీలు ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ఈదమ్మ జాతరను పురస్కరించుకుని బండలాగుడు పోటీలను నిర్వహించారు. రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు, రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందన్నారు. రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది పేర్కొన్నారు.ఆధునిక రంగంలో ఎద్దుల బండలాగుడు ప్రదర్శనకు పూర్వ వైభవం తీసుకు రావాలని కోరారు. పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరు గెలుపు ఓటమి సహజమే ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రదర్శన నిర్వహించాలని నిర్వా

ఎద్దుల బలప్రదర్శన పోటీలు ప్రారంభిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

హకులను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆత్మలింగారెడ్డి,సింగిల్ విండో ఛైర్మన్‌శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, రఘురెడ్డి,దామోదర్‌రెడ్డి,మురళీధర్‌రెడ్డి, కురువ పల్లయ్య,మహ్మద్,రైతుసంఘంనాయకులు వెంకటేష్ యాదవ్, భీమ శేఖర్‌రెడ్డి,వెంకటేశ్వర్లు,మంజూర్,గ్రామప్రజలుభారీ ఎత్తున పాల్గొన్నారు.

ఎర్రవల్లి కొత్త మండల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం

● ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే అబ్రహాంలకు కృతజ్ఞతలు

ఇటిక్యాల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని కొత్త మండలంగా ఏర్పాటు చేసేందుకు మంగళవారం ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో 14 గ్రామాల ప్రజలు పడిన కష్టానికి ఫలితం వచ్చిందని అందుకు ముఖ్య మంత్రి కెసిఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంలకు ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాత ఇటిక్యాల మండల కేంద్రానికి రైతులు, ప్రజలు వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవల కోసం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారని దగ్గర్లోనే మండల కార్యాలయాలు ఆసుపత్రిలో ఉంటే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని అలాగే ప్రయాణానికి ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ప్రభుత్వం జోగులాంబ గద్వాల జిల్లాలో రెండు కొత్త మండలాల్లో ఏర్పాటు చేసిందని ఆ సమయంలో ఎర్రవల్లి మండల ఏర్పాటుకు నోచుకోలేదని కొత్త మంల ఏర్పాటు కోసం అచలపక్షం కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రిలే నిరాహార దీక్షలను ప్రభుత్వం గుర్తించిందని దీంతో మగళవారం నోటిఫికేషన్ జారీ చేసిందని ఇది సమిష్టి కృషివల్ల సాధ్యమైందని ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి వివరించారు. ఎర్రవల్లి చౌరస్తాలో కొత్త మోడల్ ఏర్పాటుకు అన్ని వనరులు, వసతులు ఉన్నాయని ప్రజలకు కూడా సకాలంలో ప్రభుత్వానికి సంబంధించిన పనులను ఆయా కార్యాలయాల నుండి పొందేందుకు మంచి అవకాశం అన్నారు. అంతేకాక అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకటరామిరెడ్డిని ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్సీగా ఎన్నిక చేశారని దీంతో అలంపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఇదే సమయంలో మండలంలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే నెట్టెంపాడు ప్రాజెక్టు ప్యాకేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఆ పనులు పూర్తయితే రైతులకు 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ఇటీవల ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని అలాగే నీటిపారుదల శాఖ అధికారులను కలిసి పెండింగ్‌లో ఉన్న నెట్టెంపాడు ప్రాజెక్టు వివరాలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినట్లు ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి వివరించారు. అనంతరం ఎర్రబెల్లి చౌరస్తాలో బాణాసంచా పేల్చి సంరాలు చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో మండల సాధన కమిటి నాయకులు రాగన్న, పెద్ద లక్ష్మన్న, రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్,అధికార పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, కోటిరెడ్డి, ధర్మారెడ్డి,వీరన్న, హుసేన్, సంజీవనాయుడు, ఈదన్న, మల్లన్న పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాను మండల ఏర్పాటుకు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడంతో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహిస్తున్న ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాలప్రజా ప్రతినిధులు, ప్రజలు

ఎమ్మెల్సీ చల్లాను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజా ప్రతినిధులు

ఇటిక్యాల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీని ప్రభుత్వం కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా బుధవారం మండల జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, పుటాన్‌దొడ్డి సింగిల్‌విండో ఛైర్మన్ రంగారెడ్డి, షేక్‌పల్లి సర్పంచ్ రవిందర్‌రెడ్డి, హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి,క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి మండల ఏర్పాటుకు సహకరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రవల్లి చౌరస్తా కొత్త మండల ఏర్పాటుతో 14 నరగామ పంచాయతీల ప్రజలకు వివిధ కార్యాలయాలకు పనుల నిమిత్తం వెళ్లి అధికారుల ద్వారా పరిష్కరించేందుకు మంచి అవకాశం ఏర్పడిందని 14 గ్రామాల ప్రజలు, నాయకులు పార్టీలకతీతంగా అచలపక్షంగా ఏర్పడి గత ఏడాది జులై నెలలో పాదయాత్ర రిలే నిరాహార దీక్షలు చేపట్టి పోరాడారని ప్రజలు పడిన కష్టాన్ని ప్రభుత్వం గుర్తించిందని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాంలకు కృతజ్ఞతలు తెలిపారు.

అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు

ఉట్కూర్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రం త్రిశక్తి పీఠంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీగురువును కలిసి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ గౌడ ంఘం కేశం నాగరాజుగౌడ్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్‌ఖాన్, ఉట్కూర్ మండల అధ్యక్షుడు విష్ణ్ శ్వర్‌రెడ్డి, అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఆత్మకూర్ మాజీ మండలఅధ్యక్షుడురహ్మతుల్లా, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్‌కుమార్, బీసి సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారివిష్ణు, ఖయ్యూం,నారాయణగౌడ్, గోపాల్ పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్‌రెడ్డి పై ఆరోపణలు సరికావు

ఉండవల్లి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగ్రామం పాన్‌గల్ లో వారికి ఉన్న భూములు 2014,2018 ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్నావేనని, ఆ వ్యవసాయ క్షేత్రం లో ఉన్నది మంత్రి సతీమణి వాసంతి సొంత డబ్బులు, బ్యాంకు లోనుతో కట్టుకున్న ఇల్లు అని అన్నారు. కనీస సమాచారం లేకుండా రఘునందన్ రావు గుడ్డి ఆరోపణలు చేయడం అవివేకం, దురుద్దేశ

గద్వాల పట్టణ రూపురేఖలను మార్చేందుకు కృషి

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలోని 31వ వార్డులో రూ.20లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కెసిఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ సారధ్యంలో పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అన్ని వార్డుల్లో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి వాడును తన పరిశీలనలో చేసుకోవడం జరిగింది. ప్రతివార్డులో పార్కులను ఏర్పాటు చేయడం జరుగుతుందని,అన్ని విధాలుగా గద్వాల పట్టణ రూపురేఖలను మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.భవిష్యత్తులో కెసిఆర్, కెటిఆర్ సహకారంతో గద్వాల పట్టణంనంబర్ వన్ స్థానంలోకి తీర్చిదిద్దు తానని తెలిపారు. త్వరలోరోడ్డు నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందు బాటులోకి

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న వార్డు కౌన్సిలర్

భూమిపూజ చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

తీసుకుని రావాలని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాల య చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్,వైస్ చైర్మన్‌బాబర్, కౌన్సిల ర్లుమురళి,నాగిరెడ్డి, నరహరిగౌడ్, శ్రీను, మహేష్,కృష్ణ, నాగరాజు,కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ మోబిన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, ఆలయ కమిటి డైరెక్టర్‌కుమ్మరి రాము,బిఆర్ఎస్ పార్టీ రామకృష్ణశెట్టి,రంజిత్,షకర్, సుధా కర్,రిజ్వాన్,భగీరథ,వంశీ, కురుమన్న,పవన్ యాదవ్,రాముడు, హనుమం తయ్య, జగదీష్, కృష్ణవేణేష్, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా నిలుపుదాం..!

స్వచ్ఛ గ్రామంపై అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

వెల్దండ, ఏప్రిల్19 ప్రభాతవార్త: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ గ్రామాలుగా నిలుపుకుందామని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం స్వచ్ఛ భారత్ గ్రామీణ ఫేస్-2 అమలుపై పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి స్వచ్ఛ భార త్‌పై అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు, ఇంకుడుగంతలపై సర్వే నిర్వ హించి ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడు గుంత తప్ప నిసరి అన్నారు. గ్రామ పరిశుభ్రతకై ప్రతి ఒక్కరు దోహద పడాలన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీలుగా వెల్దండ మండలం నుంచి ఎంపిక చేసేలా కార్యదర్శులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్నతో పాటు, ఇతరగ్రామాల కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం వీఓఎల సమస్యలు పరిష్కరించాలి

వెల్దండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఐకేపీ వీఓఎల సమస్యలను వెంటనే నేరవేర్చాలని వీఓఎల జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ లో 3వ రోజు వీఓఎల నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుత గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తు న్న వీఓఎలకు ప్రభుత్వం కనీస వేతనాలను చెల్లించాలన్నారు. వీఓఎలు చాలీ చాలని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారని, వారి న్యాయపరమైన సమ స్యలను పరిష్కరించి తగు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జంగమ్మ, వీఓఎలు జహేదా,అల్లాజీ, నందు, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

బాధితుడికి శ్రీకాంత్‌యాదవ్ ఆర్థిక సాయం

దేవరకద్ర,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: దేవరకద్రలో బుదవారం ఓ బాధి తుడికి బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ ఆర్థిక సహాయా న్ని అందజేశారు. దేవరకద్రకు చెందిన వీరేశ్‌గౌడ్ కుమారుడు అనారోగ్యంతో బాదపడుతున్నాడు.ఈ విష యం తెలుసుకొన్నశ్రీకాంత్ యాదవ్ వారి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీంతోబాధిత కుటుంబసభ్యులు శ్రీకాంత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరకద్ర,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం రాత్రి టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కేసీఆర్ యూత్ సభ్యులు అధికసంక్యలో తరలివచ్చి కేక్ కట్ చేసి ప్రశాంత్‌రెడ్డికి పూలమాలలు వేసి సన్మానించారు. శాలువాలతో సత్కరించారు.స్వీట్లు పంచి పెట్టారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

దేవరకద్ర,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 2384 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుక వచ్చారు.కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2109 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1511 ధర పలికింది. అలాగే 495 కింటాళ్ళ హంసధాన్యాన్ని రైతులువిక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1882ధర పలికింది.అతి తక్కువగా రూ.1556 ధర పలికింది. అలాగే 67 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసు కవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5582 ధర పలికింది. అతి తక్కువగా రూ.5502 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి హరీష్‌రావు

ధరూర్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: నియోజవర్గ ధరూర్ మండల పరిధిలోని బురెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు హైదరాబాద్‌లోని వారిస్వగృహంలో పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మిదేవమ్మ ఉన్నారు.

చెక్‌డ్యాంల నిర్మాణాలకు రూ.77.69 కోట్లు మంజూరు

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర ఏప్రిల్ 19 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో 9 నూతన చెక్‌డ్యాంల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.77 కోట్ల 69లక్షలను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. దేవరకద్ర యంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకం ల సమావేశంలో ఎమ్మెల్యే ఆల మాట్లాడారు.దేవరకద్ర నియోజకవర్గం లోని రెండు పెద్దవాగులపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదివరకే 21 చెక్‌డ్యాం లను మంజూరు చేసిందన్నారు.అలాగే మళ్ళీ ఈ నూతన చెక్‌డ్యాంల నిర్మాణాలకు నిధులను మంజూరయ్యాయన్నారు.దేవరకద్ర నియోజక వర్గంలో రెండు పెద్దవాగులు సజీవంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇప్పటి వరకు 30 చెక్‌డ్యాంలకు 200 కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం కెటా యించడం సంతోషకర విషయం అన్నారు.ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గంలోని రైతులు,ప్రజలతరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే ఆల కృతజ్ఞతలు తెలిపారు.

మంజూరైన చెక్‌డ్యాంలు: దేవరకద్ర నియోజకవర్గంలో మంజూరైన 9 చెక్ డ్యాంల వివరాలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విలేకరులకు వివరించా రు.అడ్డాకుల మండలం రాచాల వద్ద రూ.6కోట్ల67లక్షలు,శాఖాపూర్ వద్ద రూ.4కోట్ల 79లక్షలతో చొప్పున చెక్‌డ్యాంలను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అలాగే భత్పూర్ మండలంలో పోతులమడుగు వద్ద రూ.2 కోట్ల54 లక్షలతో,పాతమొల్గర వద్ద రూ. 2కోట్ల 26లక్షలతో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

రావులపల్లి వద్ద రూ.3 కోట్ల 8లక్షలు, చిన్నచింతకుంట మండలం నెల్లికొండివద్ద రూ.15 కోట్ల 29 లక్షలు,వడ్డెమాన్ వద్ద రూ.12 కోట్లు, తిర్మలాపూర్ వద్ద రూ.20 కోట్ల 96 లక్షలు,దేవరకద్ర మండలం పెద్దగో ప్లాపూర్ వద్ద రూ.10 కోట్ల 6లక్షలతో చెక్‌డ్యాంలను నిర్మిస్తున్నట్లు ఎమ్మె ల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసిం హ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్‌యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరుబాల్‌రాజ్,నాయకులుఉమ్మిగారివెంకటేశ్,మెడికల్‌షాపు రాము, బీను శ్రీనివాస్‌రెడ్డి,కొండ భాస్కర్‌రెడ్డి, ఉప్పరినత్యం, హన్మంతు, నరేశ్, కొండారెడ్డిలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వైకుంఠ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సి పాలిటీకి సంబంధించిన వైకుంఠరథం రూ. 13 లక్షల 65 వేల వ్యయంతో నూత నంగా కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాధలకు,నిరుపేదలకు గద్వాల పట్టణ ప్రజలకు అందరికి పురపాలక సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీను, మహేష్, నరహరి గౌడ్, కృష్ణ, నాగరాజు, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ మోబిన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, ఆలయ కమిటి డైరెక్టర్ కుమ్మరి రాము, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు సత్యరెడ్డి, రామకృష్ణశెట్టి, రంజిత్,షకర్, సుధాకర్, రిజ్వాన్,భగీరథ వంశి,కురుమన్న, పవన్ యాదవ్, రమేష్‌రెడ్డి, మోబిన్, రాముడు, జగదీష్, గాంధి, కృష్ణ, వీరేష్, వెంకటేష్, గట్టు, ధరూర్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు సంతోష్, పురుషోత్తంరెడ్డి, మున్సిపాలిటీ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

సంతకాల సేకరణ చేపడుతున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రా ష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలి స్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమా ఖ్య టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు రామచంద్రయ్య, కార్యదర్శి కాలూరి శ్రీనులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్ప డక ముందు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చిందని, వాటిని నేరవేర్చడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు మరువడమే గాక ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం జరుగుతుందని, అక్రమ కేసులు పెడుతూ జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాలంగా జర్నలిజంలో కొనసాగుతూ అద్దె ఇళ్లలో జర్నలిస్టులు కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు డి.భాస్కర్, ఉపాధ్యక్షులు శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరి బాదం పరమేష్, కార్యవర్గ సభ్యులు మల్లిఖార్జున్, రమేష్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి అభివృద్ధి వెనుకబాటుకు బీఆర్ఎస్సే కారణం

సమావేశంలో మాట్లాడుతున్న కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

కల్వకుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమ యంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేరవేర్చకపోవడం, అభివృద్ధి కుంటు పడటానికి కారణం బీఆర్ఎస్ ఎమ్మె ల్యేనని బీఆర్ఎస్ నాయకులు సైతం ఆరోపిస్తున్నారని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి, ఆమనగల్లు ప్రభుత్వాసుపత్రుల పెంపు విషయంపై కానీ, కేఎల్ఐ, డిండి రిజర్వాయర్ భూ నిర్వాసి తులకు నష్ట పరిహారం చెల్లించడంలో విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో మెడికల్, ఇంజనీయర్, పాలిటెక్నిక్, ఐఐటీ కళాశాలలు ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించి ఎన్నికల్లో లబ్ధి పొందా రు కానీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని సాక్ష్యాత్తు ప్రస్తుత ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సమావేశాలు ఏర్పాటు చేసి కల్వకుర్తి ప్రజలను మోసగించారని చెబుతున్నారంటే ఇంతకన్న ఏమి నిదర్శనం కావాలని వారు ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయు లుయాదవ్, మహమూద్, ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

వీఓఎల డిమాండ్లను ప్రభుత్వం నేరవేర్చాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్

మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్

కల్వకుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: వీఓఎలు తమ డిమాండ్ల సాధనకై గత 3రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా ఇవాళ యూత్ కాంగ్రెస్ నాయకులు సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ మాట్లా డుతూ వీఓఎల డిమాండ్లు చాలా న్యాయమైనవని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాక ముందు ఉద్యోగులు రాష్ట్రం కోసం అనాడు తెలంగాణ వస్తే తమ బాధలు తీరుతాయని రోడ్ల మీదకు వచ్చి కొట్లాడారని, ఇవాళ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వీఓఎల పక్షాన తాము నిలబడుతామని, వారి హక్కులను సాధించే వరకు వారి తరుపున పోరాడుతామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, శ్రీహరి, వీరస్వామి, సతీష్ తదితరులు ఉన్నారు.

కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న శ్రీనివాసులు

వెల్దండ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని ఉబ్బలగట్టుతాండలో బుధవారం ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ కలిగియుండాలి : మున్సిపల్ కమిషనర్

వాటర్ ప్లాంట్ యజమానులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

కల్వకుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్యూరిపైడ్ వాటర్ ప్లాంట్ యాజమానులతో పురపాలక సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆశ్రిత కుమార్‌తో మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని వాటర్ ప్లాంట్ల యజ మానులందరు మున్సిపాలిటి నుంచి ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ తీసుకొని ప్లాంట్లను నిర్వహించాలని సూచించారు. వాటర్ ప్లాంట్లలో ఉపయోగించే వాటర్ డబ్బాలను రెగ్యులర్‌గా శుభ్రపర్చుకోవాలని, నీటిరి ప్యూరిఫైడ్ చేసిన తదుపరి శుభ్రమైన డబ్బాలో నిలువ చేసుకోవాలని సూచించారు. వాటర్ ప్లాంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్యూరిఫైడ్ చేసిన నీటిలో కలుషితమైన నీరు కలుగకుండా చూసుకోవాలన్నారు. పురపాలక సంఘం నుంచి రెగ్యులర్‌గా పర్యవేక్షణ ఉంటుందని, ఎక్కడైన ఎటువంటి అపరి శుభ్రంగా వాటర్ ప్లాంట్లుకనబడితే వెంటన్ సీజ్ చేస్తామని తెలిపారు. సమావేశంలోశానిటరీఇన్‌స్పెక్టర్,వాటర్‌ప్లాంట్‌యజమానులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రావులను సన్మానించిన మాజీ కౌన్సిలర్

రావుల చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్

వనపర్తి టౌన్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని వెంగళ్‌రావు కాలనీలో అక్సా మసీదు కు పవిత్ర రంజాన్ ఇఫ్తార్: విందు ఇవ్వడానికి స్వయంగా మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వచ్చారు. ఈ సంద ర్భంగా ఆయనను మాజీ కౌన్సిలర్, మజీద్ కమిటీ సభ్యులతో కలిసి రావు ల చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. గత 20 సంవత్సరాలుగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ఇచ్చే ఇఫ్తార్ విందులో ప్రత్యక్షంగా పాల్గొ జరిగిం దని, తన కౌన్సిలర్‌గా మొదటిసారి నిలబడిన ప్రతి సంవత్సరం నుండి ఇప్పటివరకు కంటిన్యూగా అక్సా మసీదు వచ్చి రావు ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరుగుతుందని అన్నార మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల ధర్నా

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా నాయకులు

వీపనగండ్ల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: ఐకెపి వీఏ ఉద్యోగుల సంఘం సీఐ టీయు అనుబంధం ఆధ్వర్యంలో 3వరోజు నిరవధిక సమ్మె రాష్ట్ర వ్యాప్తం గా కొనసాగుతుంది. అందులో బాగంగా మండల మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర ఐకెపి వీఏ ఉద్యోగుల సమ్మె మండల అధ్యక్షుడు బాలీశ్వ రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఐకేపీల సమస్యలు పరిష్కరించాలని, 2023 ఏప్రిల్ 3నుండి 16వరకు ఆన్లైన్ పనులు ఆపేస్తామని, ఏప్రిల్ 17నుండి రాష్ట్ర వ్యాపనతంగా ఐకెపీవీఓఏ లు సమ్మె చేస్తామని ప్రభుత్వానికి ముందే నోటీసు ద్వా రా తెలియజేశామని అన్నారు. టోకెన్ సమ్మె చేసిన ఇంత వరకు ఎలాంటి వేతనాలు పెంచలేదు కాబట్టి 9డిమాండ్ ల సాధన కోసం ఈసమ్మె జరు గుతుంది. ఈ సందర్భంగా సమ్మెకు సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐకెపి విఏఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనంరూ.26వేలు ఇవ్వాలని, 10రూ.లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడీ కార్డులు ఇవ్వాల నిచ గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబందం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఈ సమ్మెకి వీఏఏ లు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయ కులు రామన్ గౌడ్, కొమ్ము రవి, సత్యం, నాగయ్య, ప్రసాద్, నాగలక్ష్మీ, పుష్పలత, యశోదమ్మ, నాగమణి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వనపర్తి రూరల్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రా న్ని గ్రామ సర్పంచ్ కొండన్న, సీఈఓ గోపాల్,వైస్ ప్రెసిడెంట్ రాజు, డైరెక్టర్‌కొల్లమయ్య గ్రామస్థులు కొంగరిశోక్, యాదగిరిరెడ్డి, తిరుపత య్య, గొల్ల రాములు,కమ్మరి కృష్ణ, ఆర్‌పల్లి రాములు, పుట్ట అశోక్ యాదవ్, రైతులు, మహిళలు, హమాలీ నాయకులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సన్మానం

గోల్డ్ మెడల్ సాధించిన యువకుడిని సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్19 ప్రభాతవార్త: మాగనూరు మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ అనే విద్యార్థి వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ హైజంప్ పోటీలలో అండ ర్ 20 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ కైవసం చేసుకు న్నాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండ య్య తన నివాసంలో ఘనంగా ఆ యువకుడిని సన్మానించారు. ఇక మున్ముందు జాతీయ స్థాయిలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన చూయించి మొద టి స్థానాన్ని చేజిక్కించుకోవాలని సూచించారు. తమవంతు బాధ్యతగా ఆ యువకుడికి డ్రెస్ కోడ్ ప్రాక్టీస్ నెట్‌తో పాటు ముున్ముందు ఏ అవసర మున్నా అన్ని విధాలా ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్య క

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: సహకార సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. బొల్లారం, తూముకుంట, సంగినేనిపల్లి, వీపనగండ్ల మండల కేంద్రాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం చివరి గింజ వరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం కాకపోయిన, తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని మాట ఇచ్చిన ప్రకారం చివరి గింజల వరకు కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్ రావు, సింగిల్‌విండో చైర్మెన్ రామన్ గౌడ్, వైస్ చైర్మెన్ సరిత, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, వీపనగండ్ల సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, బొల్లారం సర్పంచ్ ఎంపీటీసీ కవిత,బీఆర్ఎస్ నాయకులు బాలచందర్,సింగిల్‌విండోడైరెక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండల నూతన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

వీపనగండ్ల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ పిలుపు మేరకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాషరావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేల ప్రతి జిల్లా కేంద్రం, నియోజకవర్గం కేంద్రం, మండల కేంద్రం, గ్రామ స్థాయి వరకు కమిటీలు వేసి పార్టీని బలోపతం చేయాలని బుధవారం వీపనగండ్ల మండల అధ్యక్షుడు డా.గోదల బీరయ్య యాదవ్ సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వీటితో పాటు మండల కేంద్రంలో ఉండే 14 గ్రామ పంచాయితీలకు కూడా కమిటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో బాగంగా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్‌చ మైనార్టీచ మహిళ, కిసాన్ అన్ని విభాగాల కమిటీలను నిర్వహించి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగింది. మండల కమిటీ సభ్యులు, అధ్యక్షుడు డా.గోదల బీరయ్య యాదవ్, ఉపాధ్యక్షులు చిన్నయ్య, సత్యనారాయణ గౌడ్, శివుడు, వెంకట్రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాకం శివ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, సమాయ కార్యదర్శులు రాందాస్, కురుమూర్తి, ప్రవీణ్,కార్యవర్గ సభ్యులు మద్దిలేటి,రాజు, బాలరాజు,విష్ణు,ఆంజనే యులు, సురేష్,వెంకటస్వామి, పెంటయ్య, విష్ణు ఆచారి, వెంకటయ్య, బాస్కర్‌గౌడ్, గోవిందు, ఆంజనేయులు, బిచ్చన్న,వెంకటేష్, శ్యాములు, కురుమయ్య. హరీష్, ఈశ్వర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య చిత్రపటాలకు క్షీరాభిషేకం

సీఎం , ఎమ్మెల్యే , జడ్పీటీసీల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

వనపర్తి ప్రతినిధి(మదనాపురం),ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామస్థుల చిరకాల కోరిక సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య చిత్ర పటాలకు బుధవారం గ్రామస్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజ్జకొల్లు గ్రామస్థుల చిరకాల కోరిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ కొరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో రూ.2కోట్ల51 లక్షలతో మంజూరు చేసినందుకు గ్రామస్థులు ఆనందంతో బాణాసంచా కాల్చి,చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఆయుష్ ఆరోగ్యం కరదీపికలను అందిస్తున్న ఆయుర్వేద డాక్టర్లు

అడ్డాకుల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో ఉచిత ఆయుర్వేదిక్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బాగంగా ఆయుష్ ఆరోగ్యం కరదీపికలను అందజేశారు. గ్రామంలోని 120మంది ప్రజలకు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం సేవలు అందుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయన్నగౌడ్, ఆయుర్వేదవైద్యులు డా.కె. లావణ్య, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని 200ల రోజులు అమలు చేసి రోజుకు రూ. 600లు కూలీ చెల్లించాలి

● సిఐటియు జిల్లా కో కన్వీనర్ జి.వెంకట్రామ్‌రెడ్డి

ఉట్కూర్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో సక్రమంగా అమలు పరిచి రోజుకు రూ. 600లు కూలీ చెల్లించాలని, 200ల ఓరోజుల పని కల్పించాలని జిల్లా కో కన్వీనర్ జి. వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపులో భాగంగా ఉపాధి కేంద్రాల పరిశీలన కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉట్కూర్ మండలంలోని నిడుగుర్తి, పెద్దజట్రం గ్రామాలలో పనులు పరిశీలించారు. ఉపాధి కూలీలకు నీటి వసతి, నీడ వసతి, పని ముట్లు ఇవ్వకుండా అధికారులు కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న విషయం బృందం దృష్టికి వచ్చిందన్నారు. గ్రామంలో సుమారు 150 మందికి గత సంవత్సరం చేసిన పనులకు కూలీ చెల్లించకపోవడం అనే విషయం దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు వెంటనే కూలీలకు గత సంవత్సరం బకాయిలు చెల్లించనట్లయితే ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం మండల నాయకులు శంకర్, ఉపాధి కూలీల గ్రూపు నాయకులు శివమోళ్ల సంజప్ప, బోయ రాములు, బజార్ హనుమంతు, మహాదేవమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల

కౌకుంట్లలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర ఏప్రిల్ 19 ప్రభాతవార్త: దేవరకద్ర ఉమ్మడి మండంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన దాదాపు 32 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1,00,116 చొప్పున రూ.32లక్షల 3వేల 712 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఆల పంపిణీ చేశారు. అయితే రేకులంపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి ఒకే సారి ఎమ్మెల్యే ఆల చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన సత్యరెడ్డి కూతుర్లు అశ్విని,అరుణలకు ఈ చెక్కులను అందజేశారు.అలాగే మండలంలోని మైనార్టీలకు రంజాన్ తోఫాలను ఎమ్మెల్యే ఆల అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,సర్పంచ్ స్వప్న కిషన్‌రావు,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్ యాదవ్,యంపీడీఓ శ్రీనివాస్,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,యంపీటీసీ కిష్టన్న,నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, శ్రీకాంత్,కృష్ణగోపాల్,ఉమ్మిగారి వెంకటేశ్,కొండారెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సకిలాల శివరాజ్‌లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ : దేవరకద్ర మండలం పెద్దరాజమూర్‌లో మృతి చెందిన సుమిత్రమ్మ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుమారుడు బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డిని అడిగి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్ని విషయాలు తెలుసుకొన్నారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుంగూరి శ్రీకాంత్ యాదవ్,మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,పీఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరుబాల్‌రాజ్,నాయకులు ఉమ్మిగారి వెంకటేశ్,మెడికల్‌షాపు రాము,బీసు శ్రీనివాస్‌రెడ్డి,బాలస్వామి,కొండ భాస్కర్‌రెడ్డి,ఉప్పరిసత్యం,హన్మంతు,నరేశ్,కొండారెడ్డిలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్లలో రంజాన్ తోఫాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు అండగా నిలిచిన ప్రభుత్వం

● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ధరూర్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని రైతువేదిక భవనం కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 62 మందికి ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రజల కష్టాలను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల కోసం ఆడపిల్ల పెళ్లి చేయడానికి కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటగా రూ. 50 వేలు, తర్వాత రూ.75 వేలు, ప్రస్తుతం లక్ష 116లు అందజేస్తుందన్నా రు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్ల పెళ్లికి కానుకగా రాష్ట్రంలో కులమతాలకతీతంగా కళ్యాణలక్ష్మి పథకం అమలు చేయడం జరిగిందన్నారు.ఇలాంటి మహా నాయకుడు మనకు ముఖ్యమంత్రి కావడం ప్రజలందరి అదృష్టమన్నారు.కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్,ఎంపిపిలునజీమున్నిసాబేగం, ప్రతాప్ గౌడ్,జడ్పీటిసి పద్మ వెంకటేశ్వరరెడ్డి,వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, ధరూర్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు రఘువర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ,ఎంపిటిసిలుశివలీల, రేణుక, ధరూర్ మండల మహిళా అధ్యక్షురాలు సుజాత,వివిధ గ్రామా సర్పంచ్‌లు, ఎంపిటిసి, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,సర్వారెడ్డి,ప్రభాకర్‌గౌడ్,బసి రెడ్డి, వేణు గోపాల్‌రావు,శ్రీరాములు, ఆంజిసాగర్, రామకృష్ణనాయుడు, ధరూర్ మండల పార్టీయూత్ అధ్యక్షుడుపురుషోత్తంరెడ్డి,గట్టు మండల పార్టీయూత్ అధ్యక్షుడు సంతోష్, ధరూర్‌యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షుడు జాంపల్లిభరత్‌రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఫామ్‌హౌస్‌లు కట్టిన మంత్రి నిరంజన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి

● బీజేపీ నాయకులు బి.కృష్ణ, డి,నారాయణ, పెద్దిరాజు

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వనపర్తి టౌన్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: జిల్లా బీజేపీ కార్యాలయంలో అసెంబ్లీ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ అసైన్మెంట్ భూములు ఆక్రమించుకున్నాడని, ఆకాశరామన్న ఉత్తరానికి స్పందించి గంటల వ్యవధిలోనే బలహీనవర్గాలకు చెందిన ఈటెల రాజేందర్ ను బర్తరఫ్ చేసిన కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఆర్డీఎస్ భూములను ఆక్రమించుకొని నదీతీరంలోనే ఫామ్ హౌస్ కట్టడాని ఎమ్మెల్యే రఘునందన్ రావు లైవ్ ప్రెస్‌మీట్ లో ఆధారాలతో సహా బయటపెట్టాని దీనిపై వెంటనే స్పందించి మంత్రివర్గం నుండి నిరంజన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి అవినీతికి పాల్పడట్లు నిరూపిస్తే మున్సిపల్ చైర్మెన్ కు రాజీనామా చేస్తానని ప్రగల్భాలు పలికిన గట్టు యాదవ్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించుకున్న ఫామ్‌హౌస్ లో మున్సిపల్ కార్మికుల చేత పని చేయించుకుంటున్నాడని, దానికి సంబందించిన వీడియెలను కూడా మీడియాకు విడుదల చేయడం జరిగిందని దీనికి బాధ్యత వహిస్తూ ముందుగా మున్సిపల్ చైర్మెన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ మాట్లాడుతూ 1400మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో అధికార బీఆర్ఎస్ కు కౌన్సిలర్లు, చైర్మెన్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి మాఫియా,లీకేజీ మాఫియాలుగా తయారయ్యారని, జిల్లా కేంద్రంలోని తాళ్లచెరువు కట్టకింద ఎస్సీలు, బీసీల తరాలనాటి స్మశాన వాటికను రాత్రికి రాత్రి ప్రొక్లైన్లతో రోడ్డు నిర్మాణం చేసి వేలాదిమంది సమాధులపై సీసీ రోడ్డు నిర్మించుకొని దానికి ఎస్ఎన్ఆర్ మార్గ్ పేరు పెట్టడం నిరంజన్ రెడ్డి అవినీతికి నిదర్శనమని, రాజనగరం అమ్మ చెరువు కట్ట సుందరీకరణలో భాగంగా చెరువులోని మట్టికట్టపైన పోసి బిల్లులు చేసుకున్నారని మంత్రి అవినీతి మూలంగా రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలకు చెరువులో పెట్టిన గుంతలకు పగుళ్లు ఏర్పడి కట్ట కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, దీనికి మంత్రి నిరంజన్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు మాట్లాడుతూ మానవ పాడు మండలం చండూరు శివారు. పాన్‌గల్ మండలం కొత్తపేట శివారు, పెద్దమందడి మండలం మోజర్ల శివారులో మంత్రి నిరంజన్ రెడ్డి కొన్న భూమికి అదనంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఫామ్ హౌస్‌లు నిర్మించాడని, కోట్లాది రూపాయల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు నిర్మించుకున్నాడని పేద రైతులకు అందవలసిన వ్యవసాయ, ఉద్యానవన ప్రభుత్వ రుణాలతో కోట్లాది రూపాయల బంగ్లా నిర్మించాడని ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధారలతో సహా బయటపెట్టాడని ఆరోపణలు అవాస్తవాలైతే స్వయంగా మంత్రి అచలపక్ష నాయకులను తీసుకొని వెళ్లి ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వే చేయించి ప్రభుత్వ భూములు లేవని నిరూపించాలని లేనిపక్షంలో బలహీన వర్గాలకు చెందిన ఈటల రాజేందర్ ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసిన విధంగానే మంత్రి నిరంజన్ రెడ్డి ని కూడా వెంటనే బర్తరఫ్ చేయాలని లేని పక్షంలో బీజేపీ వనపర్తి నియోజకవర్గం తరుపున పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

● వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి

కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి

వనపర్తి టౌన్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పరిధిలోని చిమన గుంటపల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరచారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు సుమారు 7,8రోజుల క్రితం వడ్లు తెచ్చి ఆరబెట్టిన నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ఓపెన్ అయ్యాయి కానీ కాంటాలు మాత్రం చేయడంలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే వడ్లతొ నిండిపోయి స్థలాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల కాంటాలు ఏర్పాటు చేసుకొని కొనుగోలు చేయాలని అదే విధంగా రైతులకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాల దగ్గర మంచినీటి వసతి కల్పించాలని, వనపర్తి వ్యవసాయ మార్కెట్ లో మాత్రం వేడి నీళ్ల రైతులకు తాగడానికి దర్శనమిస్తున్నాయి, వ్యవసాయ మార్కెట్ వారు మంచినీటి కుండలనైనా ఏర్పాటు చేయాలని జిల్లాలో ప్రతి వరి కొనుగోలు కేంద్రం దగ్గర మంచినీటి వసతి ఏర్పాటు చేసే విధంగా, మార్కెట్ లో రూ.5భోజనం ఏర్పాటు చేయాలని గతంలో వ్యవసాయశాఖ మంత్రి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దానికి వారు గతంలో సానుకూలంగా స్పందించి రూ.5 భోజనం ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని, కానీ నేటి వరకు అమలు చేయలేదు ఇప్పటికైనా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు యుగంధర్, హుస్సేన్, నరసింహ, బుక్కలయ్య,రామస్వామి,కృష్ణయ్య,వెంకటయ్య,భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి

రఘునందన్ రావు సిద్ధంగా ఉన్నారా..?

● రఘునందన్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న వనపర్తి బీఆర్ఎస్ దళిత నేతలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ దళిత నాయకులు

వనపర్తి టౌన్,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేయడానికి మంత్రి నిరంజన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని,ఒక వేల భూ కబ్జాలకు పాల్పడలేదని తేలితే రఘునందన్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలని వనపర్తి బీఆర్ఎస్‌దళిత నేతలు సవాల్ విసిరారు. మంత్రి నిరంజన్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే రఘునందన్ రావు వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ దళిత నాయకులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కుమార్తెలు విదేశాల్లో చదువుకొని అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారని, వారి సహకారంతోనే చండూరు గ్రామంలో భూములు కొన్నారని వాటికి తగిన రెవ్యూ రికార్డులు కూడా సక్రమంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అలాగే తన భార్య వాసంతి తన సొంత డబ్బుతో తన సొంత మండలంలో వ్యవసాయ భూములు కొనుగోలు చేవారని, భూములకు సంబందించిన అన్ని పత్రాలు వారితో ఉన్నాయని, ఒక్క సెంటు భూమి ఎక్కువ ఉన్నట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేయడానికి మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నట్లు దళిత నాయకులు తెలిపారు. బీజేపీ పార్టీ తన సొంత ఏజెన్సీతో కాని లేదంటే ఇతరత్రా ఏజెన్సీలతో సర్వే కూడా చేసుకోవచ్చునని, సెంటు భూమి ఎక్కువ ఉన్నట్లు చూపిస్తే వారు చెప్పిన వారిపై రిజిస్ట్రేషన్ చేయించడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నిరంజన్ రెడ్డిపై ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఇక్కడి నాయకులు రఘునందన్ రావుకు సుపారి ఇచ్చి తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని, రఘునందన్ రావు నిజనిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని, లేదంటే మేం కూడా మీ నియోజవర్గానికి వచ్చి మీపైకూడా లేనిపోని నిందలు వేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. గతంలో ఉన్న ఎమ్మెల్యేలు వనపర్తిని ఏ విధంగా అభివృద్ధి చేసారో, ఇప్పుడు నిరంజన్ రెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేసాడో ప్రజలనడిగి తెలుసుకోవాలని సూచించారు. వనపర్తి రాజకీయంగా మంత్రి ని ఢీకొనలేక ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బీఆర్ఎస్ జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్ అన్నారు. బీజేపీ పార్టీ అడ్మిస్ట్రేషన్ కు బదులుగా ఈడీ, సీబీఐ సంస్థలతో, నాయకులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగిస్తున్నారని, టీఆర్ఎస్ గా ఉన్న పార్టీ బీఆర్ఎస్‌గా దేశమంతటా విస్తరిస్తోందని, బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ కి ముప్పుందనే బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు, కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, కేసీఆర్ కు అత్యంత దగ్గరగా ఉండే వ్యక్తి మంత్రి నిరంజన్ రెడ్డి భూ కబ్జా ఆరోపణలు చేస్తున్నారని, నిరంజన్ రెడ్డి ఎలాంటి వ్యక్తి అనేది ఈ ప్రాంత ప్రజలకు తెలుసునని, మీరు ఎన్ని బట్టలు కాల్చి మీదవేసి కుట్ర రాజకీయాలు చేసిన ప్రజల గుండెల్లో నిరంజన్ రెడ్డి ఉంటారని, మీ తాటాకు చప్పుట్లకు భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, టౌన్ ఉపాధ్యక్షులు గంధం విజయ్, సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు మంద రాము, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ద్వారపోగు శంకర్, యూత్ ఉపాధ్యక్షుడు గోర్ల ప్రేమ్, నాయకులు పసుల చంద్రయ్య, గంధం మద్దిలేటి, బంకల రవి, సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులకు ఉచిత వైద్యం

మానసిక రోగులను పరీక్షిస్తున్న డా.అంబుజా, రాజశేఖర్

వీపనగండ్ల,ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మానసిక వైద్య నిపుణురాలు డా.అంబుజా ఆధ్వ ర్యంలో నిర్వ హించిన మానసిక ఆరోగ్య శిబిరంలో 34మందికి మానసిక రుగ్మతలు ఉన్న వారిని పరీక్షించి వారిని గుర్తించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని డా.రాజశేఖర్ తెలిపారు.వీరికిప్రతినెల సరిపడా మందులుఉచితంగా ఇవ్వడం జరుగు తుందని, ఇంకా ఎవరైనా మానసిక సమస్యలు ఉన్నవారు సంప్రదించాలని కోరారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ

వనపర్తి ప్రతినిధి(మదనాపురం), ఏప్రిల్ 19 ప్రభాతవార్త: మదనాపురం మండలం అజ్జకొల్లు, మదనాపురం, రామన్‌పాడు, తిరుమలాయపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచనమేరకు పీఏసీఎస్, ఐకెపీఎల్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ హనుమాన్ రావు, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాష, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి, మదనాపురం సర్పంచ్ రామ్ నారాయణ, తిరుమల లాయపల్లి సర్పంచ్ టీకే శారద కృష్ణ, అజ్జకొల్లు సర్పంచ్ బ్రహ్మమ్మ, సత్యం, ఎంపీటీసీ రాంచందర్, అజ్జకొల్లు ఎంపీటీసీ రాములు, రైతు కోఆర్డినేటర్ రాములుగౌడ్, మార్కెట్ డైరెక్టర్ సత్యం యాదవ్, సింగిల్‌విండో డైరెక్టర్ నర సింహులు, నాగేంద్రం నాయుడు, సీనియర్ నాయకులు గోపి